సూర్య
www.suryaa.com
# ప్రజ్ఞ
suryaapragnamagazine@gmail.com
బుధవారం 11 మార్చి 2026
పేజీలు 8

సివిల్స్ ఫలితాలు










# మీ ప్రోత్సాహమే .. మీ బిడ్డల విజయానికి కారణం..!

ఎకానమి ★ పాలిటి ★ జాగ్రఫీ ★ ఎనాలజి


విశ్వ విజేత

ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి


ఉద్యోగ సమాచారం

**పోటీపరీక్షల ప్రత్యేకం**
**ఎపిపియస్‌సి. టిజిపిఎస్‌సి.**
**పోలీస్, సెంట్రల్ ఎగ్జామ్స్**

# మీ ప్రోత్సాహమే.. మీ బిడ్డ విజయానికి కారణం..

**లక్షల మందిలో కొందరికే గవర్నమెంట్ జాబులు ఎందుకు వస్తాయి..? చాలా మందికి ఎందుకు రావు...? దీనికి మీరు సింపుల్‌గా జవాబు నాకు చెప్పవచ్చును. అదేమంటే ఉద్యోగాల సంఖ్య తక్కువ, రాసేవాళ్ళ సంఖ్య ఎక్కువ కనుక. నేను మీ జవాబుతో ఏకీభవిస్తాను, కానీ మరి ఉద్యోగాలు వచ్చిన ఆ వేయిమంది..ఎవరు..? వాళ్ళకెలా వచ్చింది? కదా!, ఇదే నా ప్రశ్న. ఇలా మనం గనుక ప్రశ్నించుకుంటూ పోతే సవాలక్ష కారణాలు కనబడతాయి.**

జాబులు కొట్టగానే విజేతలు ఘనంగా ఇంటర్వ్యూలు ఇస్తారు. ఒక్కొక్కరు ఒక్కోటిగా తమ అనుభవాలు చెబుతుంటారు. కొందరు పటిష్టమైన ప్రణాళిక అంటారు, మరికొందరు లక్ అంటారు. ఇంకొందరు ఏటిట్యూడ్ చూపిస్తుంటారు. మరి కొందరు రాసిన ప్రతి పరీక్షలోనూ నెగ్గుతారు. ఒక్క జాబ్ వస్తే చాలు దేవుడా! అనుకుంటుంటే కొందరికి ఐదారు ఉద్యోగాలు వస్తాయి. ఇదెలా సాధ్యం?

మీరు గమనించండి, ప్రతి విజయం వెనుక కొన్ని శక్తులు బలంగా పనిచేస్తాయి. అవి గెలుపుని సాధించి పెడతాయి. వానిలో మొదటిదాని గురించి ఈ ఆర్టికల్‌లో చర్చిద్దాము. అదేనండి! ప్రోత్సాహం – ఆంగ్లంలో ఎంకరేజ్‌మెంట్. చాలామంది విజేతలు చెప్పే మొదటి కావలసిన సూత్రం ప్రోత్సాహం. మాకు అన్ని కాలాలలో నెర్వస్‌కి లోనయిన ప్రతిసారీ ఏదో ఒక మలుపులో ఎవరో ఒకరు ప్రోత్సహించారు. అందుకనే జాబ్ సాధించాము అంటారు.

మనం చదువుకునే రోజుల్లో ఏడు, ఎనిమిది తరగతుల వరకు మనకు పెద్దగా ప్రపంచ పరిజ్ఞానం తెలియకపోవచ్చు. కానీ తొమ్మిది, పది చదివే నాటికి మన స్కూలు పరిసర ప్రాంతాల్లోనూ, మనకు తెలిసిన వారో లేదా వివిధ పేపర్లలో వచ్చిన వార్తలను బట్టో నేను పెద్దయిన తరువాత ఇదవ్వాలి, అనే ముద్ర పిల్లల్లో బలంగా పడుతుంది. ఆ దశలో స్కూలు మాస్టర్లో లేదా తల్లిదండ్రులో బలంగా ప్రోత్సహించడం ప్రారంభిస్తే అది ఆ పిల్లల్లో బలంగా ముద్రించుకుంటుంది. సరిగ్గా ఈ దశలోనే ఎకడమిక్స్‌లో పిల్లలకు తక్కువ మార్కులు వస్తుంటే తల్లిదండ్రులు తిట్టకూడదు. కన్నెర్ర చేయకూడదు. కర్రకి పని చెప్పకూడదు. ప్రోత్సహించాలి. ఈసారి నీవు ఎక్కువ మార్కులు సాధిస్తే నీకు నచ్చినది కొనిపెడతాను అంటూ ప్రోత్సహించాలి. పిల్లల్లో ఆ స్పార్క్‌ని చూసేది తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు మాత్రమే. ఒకవేళ తల్లిదండ్రులు నిరక్షరాస్యులు అయితే, టీచర్లు ప్రోత్సహించాలి. అప్పుడప్పుడు స్కూళ్ళ తనిఖీకి జిల్లా కలెక్టర్లు వస్తుంటారు. వాళ్ళు స్పీచ్‌లు ఇస్తారు. ఇది కూడా పిల్లలపై, వారి మానసిక ఎదుగుదలపై బలమయిన ప్రభావాన్ని చూపిస్తుంది. సివిల్స్ సాధించిన వారిని మీరు ఐ.ఏ.ఎస్. కావాలన్న లక్ష్యం ఎలా కలిగింది? అని అడిగితే తమ పదవ తరగతి, ఇంటర్మీడియెట్ రోజులను గుర్తుకు తెచ్చుకుంటారు. తల్లిదండ్రులతో పాటు తమను ప్రోత్సహించిన గురువును గుర్తు చేసుకుంటారు.

ఇలాంటి ప్రోత్సాహం మళ్ళీ విద్యార్థులకు ఇంటర్ లోనూ, డిగ్రీలోనూ కూడా లభిస్తుంది. కఠిన పోటీ పరీక్షలు రాసి విజయం సాధించిన జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ లెక్చరర్లు విద్యార్థులకి పోటీ పరీక్షలపై అవగాహన కల్పిస్తారు. గెస్ట్ లెక్చర్స్ పెట్టిస్తారు. ఎకడమిక్ స్టడీలో మంచి మార్కులు తెచ్చుకోవటం అవసరమే కాని జీవితంలో గొప్పగా స్థిరపడటం మరింత ముఖ్యమని ఇక్కడ బోధనలు సాగుతాయి. ఇవి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. అంటే డిగ్రీల్లో కూడా విద్యార్థులను మోటివేట్ చేయాలి. పాఠాలు చెప్పడంతో పాటు జీవిత పాఠాలు నేర్పాలి.

నిజానికి డిగ్రీ పూర్తయ్యేనాటికి జరగబోయే ప్రతిపోటీ పరీక్ష గురించి విద్యార్థికి అవగాహన ఉండాలి. కొంత సబ్జెక్టును తెలిసి ఉండాలి. చదివి ఉండాలి. అవగాహన ఉండాలి. ఇవన్నీ ఉండాలంటే ఇక్కడ ప్రోత్సాహం అవసరం.

ఇక ఇప్పుడు డిగ్రీ పట్టా పుచ్చుకొని కాలేజి గేటు దాటగానే ఓ నాలుగైదు రోజులు లేదా ఒక పదిహేను రోజులు బాగుండొచ్చు. తరువాత నెక్స్ట్ ఏంటి? అనే ప్రశ్న చాలా బిగ్గరగా వినపడుతుంది. ఇక ఇక్కడ జీవితపు స్థిరత్వపు అసలు పోరాటం ప్రారంభం అవుతుంది. ఇక్కడ ఒక విద్యార్థి జీవితంలో గురువులు మారిపోతుంటారు. ప్రతిదశలో వారు గైడెన్స్ ఇచ్చి తప్పుకుంటుంటారు. కాని తల్లిదండ్రులు నిరంతరం నిలబడి తమ బిడ్డకు, వారి లక్ష్య సాధనకు బహుమతులు ఇస్తూనే ఉండాలి.



క్యారీబాగ్‌ల వ్యాపారం చేస్తున్న తండ్రి ప్రోత్సాహంతో సివిల్స్‌లో 185వ రాంక్ సాధించిన రితికా పాండే

డిగ్రీ పూర్తవ్వగానే ముఖ్యంగా అమ్మాయిలకు రెండు ఆప్షన్‌లు ఉంటాయి. ఒకటి వివాహం, రెండు పై చదువులు లేదా పోటీ పరీక్షల ప్రిపరేషన్. ఇక్కడ కనుక తల్లిదండ్రులతో పాటు తమకు మెంటార్‌ల సరైన గైడెన్స్ ఉంటే మాత్రం విద్యార్థులు చాలా త్వరగా జాబ్ కొట్టేదానికి అవకాశం ఉంది. రాంగ్ గైడెన్స్ ఎంచుకుంటే చిన్నప్పటినుండి ఎంతో ఆశతో పెట్టుకున్న లక్ష్యం చివరిదశలో నిర్వీర్యమవుతుంది.

ఇంతవరకు మనం చెప్పుకున్న దానిని బట్టి ఒకరు ఒక పోటీ పరీక్షలో నెగ్గాలంటే, ప్రతి దశలో ప్రోత్సాహం అవసరం. ఇది ఇంధనంగా పని చేస్తుంది. ప్రస్తుతం గవర్నమెంట్ జాబ్ కొట్టాలంటే, ఒకటికి రెండు లేదా మూడు ఎటెమ్ప్టులు ఇవ్వవలసి వస్తుంది. కానీ మొదట ఎటెమ్ప్టులో జాబ్ కొట్టిన వారి కెరియోగ్రఫి చూస్తే ఇప్పటివరకు మనం వారి గ్రాఫ్‌లో ప్రోత్సాహం ఇచ్చిన వారి వల్లనే విజయం సాధ్యమయింది.

మన సొసైటీలో ఎలాగ ఉన్నారంటే, రాయగానే బిడ్డకి జాబ్ రావాలి. లేకపోతే తిడతారు, చులకనగా మాట్లాడతారు, పెళ్ళి చేసుకో అంటారు. ఇక చాల్లే ఏదో ఒకటి చూసుకో అంటారు. పెళ్ళి అయిపోతే పరీక్షలకి ప్రిపేరయ్యే మహిళలకి ఇలాంటి నిష్టూరాలు మరీ ఎక్కువ. భర్తలూ, దయచేసి ప్రోత్సహించండి. తల్లిదండ్రులు మీ బిడ్డలు మంచి జాబ్ సాధిస్తారు, ప్రోత్సహించండి. తిట్టకండి. నిన్న, మొన్న సివిల్స్ ఫలితాలు వెలువడినాయి. విజేతలు తాము విజేతలు కావటానికి చెప్పిన కారణాల్లో వారికి లభించిన ప్రోత్సాహం గురించి పెద్దపీట వేసారు.

మీరు గమనించండి. ఒక ప్రశంస పదివేల ఏనుగుల బలాన్ని ఇస్తుంది. ధైర్యాన్ని ఇస్తుంది. ఒక విమర్శ ఒక పదిరోజుల ప్రిపరేషన్‌ని నాశనం చేస్తుంది. చరిత్రలో శ్రీకృష్ణదేవరాయలు భువన విజయంలోని కవుల పద్యాలను వింటూ, ఆనందిస్తూ, ప్రశంసిస్తూ నజరానాలుగా విలువైన తన వంటిపై ఉన్న ఆభరణాలను ఇచ్చేసే వాడట. ఈ ప్రోత్సాహం ఆ కవులకి మరిన్ని మంచి పద్యాలు రాసి తెలుగు సాహిత్యం వికసింపజేయడానికి దోహదపడింది. కనుకనే ఇప్పటికీ అష్టదిగ్గజాల గురించి వారిని మనసారా ప్రోత్సహించిన ఆంధ్రభోజుడి గురించి మాట్లాడుకుంటూ ఉంటాం.

పోటీ పరీక్షల ప్రిపరేషన్ చాలా సున్నితమైన అంశం. ప్రిపేరయ్యే పిల్లలు చాలా సెన్సిటివ్‌గా ఉంటారు. ఇక్కడ గంటల తరబడి వారిలో బ్యాలెన్స్ అవసరం. ఆ బాలెన్స్‌ని మనం ప్రోత్సహించడం ద్వారా ఇవ్వాలి. మీ ఉరుకుల, పరుగుల జీవితం మీ బిడ్డల కొరకే కదా! వారి ఉన్నతికే కదా! మరి వారి కోసం కొద్ది సమయం తీసి ప్రోత్సహించలేమా? మన బిడ్డలను మనం పొగుడుకోలేమా? అందుకనే ఒక గవర్నమెంట్ జాబ్ కొట్టిన తల్లిదండ్రుల ఇళ్ళల్లోని పిల్లలు కూడా మళ్ళీ గవర్నమెంట్ జాబ్స్‌నే కొడతారు. ఒక ఐ.ఎ.ఎస్. కొడుకు లేదా కుమార్తె ఐఎఎస్ కావటానికి, ఒక టీచర్ బిడ్డలు లెక్చరర్లు కావడానికి, ఒక డాక్టర్ బిడ్డ డాక్టర్ కావటానికి ప్రోత్సాహం మరియు కుటుంబ వాతావరణమే కారణము.



**హిస్టరీ రఫీసార్**
**అసిస్టెంట్ ప్రొఫెసర్**
**సెల్: 9848827238**

## విద్య, ఉద్యోగ సమాచారం

**CGL 2025లో 15,130 పోస్టులు..**

కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని వివిధ విభాగాలు, మంత్రిత్వ శాఖలలో ఎస్సెస్సీ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ (CGL) 2025 ద్వారా మొత్తం 15,130 పోస్టులు భర్తీ చేస్తారు. ఈ నోటిఫికేషన్ కింద Income Tax ఇన్స్పెక్టర్, సీబీఐలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, సబ్-ఇన్స్పెక్టర్, ఆడిటర్, అకౌంటెంట్, టాక్స్ అసిస్టెంట్, అప్పర్ డివిజన్ క్లర్క్ తదితర పోస్టులు భర్తీ చేస్తారు. మొత్తం పోస్టుల్లో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ ఆధ్వర్యంలోని ఆఫీస్ సూపరింటెండెంట్ పోస్టులు 6,626, సెంట్రల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పోస్టులు 1,306 ఉన్నాయి. ఇప్పటికే ఈ పోస్టులకు టైర్ 1, టైర్ 2 పరీక్షలను ఎస్సెస్సీ నిర్వహించింది. జనవరి 18, 19 తేదీల్లో జరిగిన టైర్ 2 పరీక్షకు హాజరైన అభ్యర్థులు అధికారిక పోర్టల్ ద్వారా తమ పోస్ట్ ప్రాధాన్యతలను సమర్పించాలి. ఆప్షన్-కమ్-ప్రిఫరెన్స్ విండో మార్చి 12 సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. ఒకవేళ ఈ ఫామ్ను సమర్పించకపోతే సదరు అభ్యర్థి మెరిట్ జాబితాలో ఉన్నప్పటికీ ఏ పోస్టునూ కేటాయించరు.

**ఐడీబీఐ బ్యాంకు లో ఉద్యోగాలు..**

ఇండస్ట్రియల్ డెవెలప్మెంట్ బ్యాంకు (ఐడీబీఐ) దేశవ్యాప్తంగా వివిధ బ్రాంచిల్లో ఖాళీగా ఉన్న 1300 అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను భర్తీ చేస్తోంది. ఇందులో జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ గ్రేడ్ 'ఓ' 1100 పోస్టులు, అసిస్టెంట్ మేనేజర్ గ్రేడ్ 'ఏ' పోస్టులు 200 ఉన్నాయి. హైదరాబాద్ జోన్లో 65 వరకు ఖాళీలు ఉన్నాయి. ఏదైనా డిగ్రీలో అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రేడ్ 'ఒ' పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం 60 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగ అభ్యర్థులు కనీసం 55 శాతం మార్కులతో పాసై ఉండాలి. అలాగే ప్రాంతీయ భాషలో మాట్లాడటం, చదవడం, రాయడం తెలిసి ఉండాలి. అసిస్టెంట్ మేనేజర్ గ్రేడ్ 'ఏ' పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేట్ డిగ్రీతోపాటు షెడ్యూల్డ్ పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ లేదా షెడ్యూల్డ్ ప్రైవేట్ సెక్టార్ బ్యాంక్ లేదా కోఆపరేటివ్ బ్యాంక్ లేదా రీజినల్ రూరల్ బ్యాంకులలో కనీసం రెండేళ్ల పని అనుభవం ఉండాలి. అభ్యర్థుల వయస్సు మార్చి 1, 2026 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల వరకు వయసులో సడలింపు ఉంటుంది.

ఈ అర్హతలు కలిగిన వారు మార్చి 19, 2026వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్లైన్ రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. దరఖాస్తు ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.1050, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 చొప్పున చెల్లించవలి. జేఏఎం ఆన్లైన్ రాత పరీక్ష ఏప్రిల్ 12 ఉదయం, అసిస్టెంట్ మేనేజర్ ఆన్లైన్ రాత పరీక్ష ఏప్రిల్ 12 మధ్యాహ్నం నిర్వహిస్తారు.

**జేఈఈ అడ్వాన్స్డ్ 2026 షెడ్యూల్**

- ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభ తేదీ: భారతీయ విద్యార్థులకు ఏప్రిల్ 23 నుంచి, విదేశీ విద్యార్థులకు ఏప్రిల్ 6 నుంచి
- ఆన్లైన్ రిజిస్ట్రేషన్లకు చివరి తేదీ: మే 2, 2026
- అడ్మిట్ కార్డులు విడుదల: మే 11 నుంచి మే 17 వరకు
- జేఈఈ అడ్వాన్స్డ్ 2026 పరీక్ష తేదీ: మే 17, 2026
- ఫలితాలు విడుదల తేదీ: జూన్ 1 ఉదయం 10 గంటలకు
- జోసా కౌన్సెలింగ్ ప్రారంభం: జూన్ 2 నుంచి

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

### ప్రాక్టీస్ బిట్స్

(గత సంచిక తరువాయి...)

**33. స్థిరత్వంతో కూడిన వృద్ధి లక్ష్యంతో గల ప్రణాళిక ఏది?**

ఎ. మూడవ ప్రణాళిక బి. నాల్గవ ప్రణాళిక

సి. ఐదవ ప్రణాళిక డి. ఆరవ ప్రణాళిక

**34. గుణక సూత్రాన్ని సాధారణంగా ఇలా సూచిస్తారు?**

ఎ. ఆదాయంలోని మార్పు / పెట్టుబడిలోని మార్పు

బి. ఆదాయంలోని మార్పు / వినియోగంలోని మార్పు

సి. ఆదాయంలోని మార్పు / పొదుపులోని మార్పు

డి. పెట్టుబడిలోని మార్పు / ఆదాయంలోని మార్పు

**35. ఆదాయం పెరిగే కొద్దీ ఉపాంత వినియోగ ప్రవృత్తి**

ఎ. పెరుగును బి. తగ్గును

సి. స్థిరం డి. మారదు

**36. పొదుపు పెట్టుబడి కన్నా అధికమైనచో ధరలు ...**

ఎ. పెరుగును బి. తగ్గును

సి. స్థిరం డి. మారవు

**37. జీవన ప్రమాణాన్ని తెలుసుకొనుటకు మంచి సూచిక**

1. జాతీయాదాయం 2. పేదరికం

3. తలసరి వినియోగం 4. నిరుద్యోగం

ఎ. 2 మరియు 4 బి. 1 మాత్రమే

సి. 3 మాత్రమే డి. అన్ని

**38. భారతదేశంలో మొదటి కేంద్ర బ్యాంకును ఎప్పుడు ఏర్పాటు చేసి ఎప్పుడు జాతీయం చేసారు?**

ఎ. 1935, 1949 బి. 1935, 1955

సి. 1949, 1955 డి. 1934, 1949

**39. ద్రవ్యపు కొనుగోలుశక్తికి గల పేరు?**

ఎ. ద్రవ్యపు పరిమాణం బి. ద్రవ్యపు విలువ

సి. ద్రవ్యపు సప్లయి డి. ద్రవ్యపు డిమాండ్

**40. భారతదేశంలో బ్యాంకుల రెగ్యులేషన్ చట్టం చేసిన సంవత్సరం?**

ఎ. 1934 బి. 1935

సి. 1949 డి. 1955

**41. క్రింది వాటిలో వాంచు కమిటి దేనికి సంబంధించినది?**




ఎ. భారతదేశంలో నల్లధనాన్ని అంచనా వేయుటకు

బి. నిరుద్యోగిత అంచనా వేయుటకు

సి. చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కొరకు

డి. భారీ పరిశ్రమల అభివృద్ధి కొరకు

**42. జనాభా పెరుగుదల ఒక సమస్య అని మొదట గుర్తించినది ఎవరు ?**

ఎ. ఆడమ్ స్మిత్ బి. మాల్థస్

సి. గూర్నార్ మిర్దాల్ డి. మార్షల్

**43. జాతీయ ఆదాయంలో .....**

ఎ. వ్యవసాయ రంగం వాటా ఎక్కువ

బి. వ్యవసాయ రంగం వాటా తగ్గి పారిశ్రామిక సేవారంగం వాటా పెరుగును.

సి. పారిశ్రామిక రంగం వాటా పెరుగుదల

డి. వ్యవసాయ, పారిశ్రామిక, సేవారంగం వాటా క్రమంగా పెరగటం

**44. లోటు బడ్జెట్‌ను పూడ్చుటకు మార్గం**

ఎ. ఋణాలు

బి. ద్రవ్య ముద్రణ

సి. ఎ & బి

డి. పన్నులు విధించుట

**45. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణానికి కారణమైన పన్నులేవి?**

ఎ. ప్రత్యక్ష పన్నులు

బి. పరోక్ష పన్నులు

సి. అనుపాత పన్ను

డి. ఏదీకాదు

**46. వ్యయంపై పన్నును సూచించిన వారు?**

ఎ. కె.ఎన్. రాజ్ బి. కాల్డార్

సి. రాజా చెల్లయ్య డి. మన్మోహన్ సింగ్

**47. ఉత్పత్తి దేనియొక్క ఫలం**

ఎ. ధర బి. పెట్టుబడి

సి. ఉత్పత్తి కారకాలు డి. పైవన్నీ

**48. పరిశ్రమల కేంద్రీకరణకు ముఖ్యం**

ఎ. వ్యక్తి శ్రద్ధ

బి. ప్రభుత్వ అనుమతి

సి. ముడి పదార్థాల లభ్యత

డి. రాజకీయ పలుకుబడి

**49. ధరలు తగ్గినపుడు వాస్తవిక వేతనాలు....**

ఎ. ఎక్కువ బి. తక్కువ

సి. స్థిరం డి. పైవి ఏవీకావు

**50. మిగులు దోపిడి అను భావనను చెప్పినవారు?**

ఎ. కీన్స్ బి. కారల్ మార్క్స్

సి. ఆడమ్ స్మిత్ డి. రికార్డో

**51. భూమియొక్క సప్లయి............**

ఎ. పెరుగును బి. తగ్గును

సి. స్థిరం డి. ఏదీకాదు

**52. ఎక్జిమ్ బ్యాంక్ స్థాపన జరిగిన సంవత్సరం?**

ఎ. 1935 బి. 1949

సి. 1955 డి. 1982

**53. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల స్థాపన ఎప్పుడు జరిగింది ?**

ఎ. 1975 అక్టోబరు 2

బి. 1975 ఆగష్టు 15 సి. 1975 అక్టోబరు 5

డి. 1975 జనవరి 1

**జవాబులు :**

33)బి, 34)ఎ, 35)బి, 36)బి, 37)సి, 38)ఎ, 39)బి, 40)సి, 41)ఎ, 42)బి, 43)బి, 44)సి, 45)బి, 46)బి, 47)సి, 48)సి, 49)ఎ, 50)బి, 51)సి, 52)డి, 53)ఎ



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

## SSC, RRB, PSC Police, Bank Exams

# Analogy

**Analogy for Competitive Exams**

Analogy questions are very important in competitive exams like SSC, Banking, RRB, State PSC, Police, Railways, CAT, etc. They test your reasoning ability and thinking power.

**Tests Logical Thinking**

Analogy questions check how well you understand the relationship between two words or numbers.

Example:

Doctor : Patient :: Teacher : Student

You must identify the correct relationship. This improves logical and analytical thinking.

**Improves Reasoning Ability**

Analogy is a part of Verbal and Non-Verbal Reasoning.

It helps measure:

- Understanding ability
- Comparison skills
- Logical connections
- Pattern recognition

**Saves Time in Exams**

Analogy questions are usually:


- Short
- Direct
- Less time-consuming

If you understand the pattern quickly, you can solve them in 10–20 seconds, which helps in time management.

**Enhances Vocabulary**

In verbal analogy:

- Synonyms




- Antonyms
- Word relationships
- Group names
- Cause and effect

So it improves English vocabulary and comprehension.

Example:

Genuine : Authentic

Mirage : Illusion

**Tests General Knowledge**

Some analogies are based on:

- Capitals and Countries
- National Symbols
- Scientific terms
- Branches of subjects

Example:

Taj Mahal : Agra :: Victoria Memorial : Kolkata

**Develops Pattern Recognition Skills**

Number and letter analogies test:

- Mathematical operations
- Alphabet shifting
- Coding-decoding
- Series logic

Example:

CHAIRS : EJCKTU (each letter +2)

**Scoring Area**

Analogy questions are:

- Easy to moderate level
- High scoring
- Less calculation-based

Students who practice well can score full marks in this section.

**Builds Mental Sharpness**

Regular practice:

- Increases brain speed
- Improves concentration
- Strengthens decision-making skills

Analogy is an important topic in competitive exams because it tests logical reasoning, vocabulary, pattern recognition, and general awareness. It is a quick scoring section and helps improve overall problem-solving ability.

Analogy refers to a logical relationship between two pairs of words, numbers, or objects where a similar pattern or connection exists. It tests the ability to identify parallel relationships and apply the same rule to a new pair.



Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College
(Autonomous),
Madanapalli

UPSC
CIVIL SERVICE EXAMINATION

# సివిల్ సర్వీసెస్ 2025-ఫలితాలు

**భారతదేశంలో అత్యున్నత హోదా గల ఐఏఎస్, ఐపీఎస్ వంటి అఖిల భారత సర్వీసుల భర్తీకై నిర్వహించే సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2025 తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో 958 మంది అభ్యర్థులు అఖిల భారత సివిల్ సర్వీసులకు ఎంపికయ్యారు. దాదాపు 40 మంది తెలుగు రాష్ట్రాల విద్యార్థులు సివిల్స్‌లో ర్యాంకులు సాధించారు. తొలి ప్రయత్నంలో ర్యాంకు సాధించిన వారు తక్కువగా ఉన్నారు. రిపీటర్స్‌కు ఎక్కువ ర్యాంకులు వచ్చాయి.**

### మెడికోకు ఫస్ట్ ర్యాంక్

మెడికల్ బాక్‌గ్రౌండ్ గల అనుజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు సాధించారు. రాజేశ్వరి సువే (ఇంజినీర్) సెకండ్ ర్యాంకు, ఆకాన్ష్ ధుల్ థార్డ్ (B.Com గ్రాడ్యుఏట్) ర్యాంకులు కైవసం చేసుకున్నారు. టాప్ 25 మంది ర్యాంకర్లలో 11 మంది మహిళలు, 14 మంది పురుషులు ఉన్నారు.

### దేశవ్యాప్తంగా 958 మంది అర్హత

యూపీఎస్సీ మొత్తం 1087 ఖాళీల భర్తీలకుగాను నోటిఫికేషన్ విడుదల చేయగా 958 మంది అర్హత సాధించారు. వీరిలో 659 మంది పురుషులు, 299 మంది మహిళలు ఉన్నారు. జనరల్ క్యాటగిరీ నుంచి 317, ఈడబ్ల్యూఎస్ నుంచి 104, ఓబీసీ నుంచి 306, ఎస్సీ నుంచి 158, ఎస్టీ క్యాటగిరీ నుంచి 73 మంది ఎంపికయ్యారు.

ఐఏఎస్‌కు 180 మంది, ఐఎఫ్ఎస్‌కు 55, ఐపీఎస్‌కు 150, గ్రూప్ ఏ కేంద్ర సర్వీసులకు 507, గ్రూప్ బి సర్వీసులకు 195 మంది ఎంపికయ్యారు. 42 మంది దివ్యాంగులు సివిల్స్ ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. అభ్యర్థులు సాధించిన మార్కులను మరో 10 రోజుల్లో అందుబాటులో ఉంచుతారు.

సివిల్స్‌కు మొత్తం 9,37,876 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 2025 మే 25న నిర్వహించిన సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు 5,76,793 మంది అభ్యర్థులు హాజరయ్యారు. గత ఆగస్టులో నిర్వహించిన మెయిన్స్ పరీక్షకు 14,161 మంది అర్హత సాధించారు. వీరిలో 2,736 మంది అభ్యర్థులు సివిల్స్ ఇంటర్వ్యూకు హాజరయ్యారు.

### ప్రతిష్ఠాత్మక సంస్థల నుంచి సివిల్స్‌కు...

మొదటి 25 స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు ఐఐటీ, ఎన్ఎల్‌యు, ఎయిమ్స్, డీటీయూ, అన్నా యూనివర్సిటీ, ఢిల్లీ యూనివర్సిటీ, ముంబై యూనివర్సిటీ వంటి దేశంలోని ప్రతిష్ఠాత్మక సంస్థల నుంచి ఇంజనీరింగ్, హ్యుమానిటీస్, సైన్స్, కామర్స్, లా, మెడికల్ సైన్స్, మాస్ మీడియా విభాగాల్లో విద్యనభ్యసించారు.

### ఏఏ ఆప్షనల్స్ ....

టాప్ 25 అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలో ఆంత్రోపాలజీ, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, హిస్టరీ, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్ అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వంటి వివిధ సబ్జెక్టులను ఆప్షనల్స్‌గా ఎంచుకున్నారు.

### తెలుగు రాష్ట్రాల విజేతలు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) విడుదల చేసిన సివిల్ సర్వీసెస్-2025 ఫలితాల్లో తెలుగు తేజాలు మెరిశారు. టాప్-100 లోపు ర్యాంకుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఇద్దరు చోటు దక్కించుకోగా.. మొత్తం ఫలితాల్లో 40 మందికి పైగా మంచి ర్యాంకులను సొంతం చేసుకున్నారు. ఏపీలో కాకినాడకు చెందిన జీను శ్రీజశ్వంత్‌చంద్ర 23వ ర్యాంకులో నిలవగా, తెలంగాణలో పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూరుకు చెందిన గూడెల్లి సృజన 55వ ర్యాంకును సాధించారు. వీరిద్దరూ ప్రస్తుతం హైదరాబాద్‌లో పోలీసు శిక్షణలో ఉండటం గమనార్హం. శ్రీజశ్వంత్‌చంద్ర ఐపీఎస్ శిక్షణలో ఉండగా, సృజన డీఎస్పీగా ఎంపికై శిక్షణ లో ఉన్నారు.

### రెండో ప్రయత్నంలో... మొదటి ర్యాంకు...

యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయస్థాయిలో ఫస్ట్‌ర్యాంకును రాజస్థాన్‌కు చెందిన అనూజ్ అగ్నిహోత్రి కైవసం చేసుకున్నారు. జోధ్‌పూర్ ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసిన అనూజ్.. మెడికల్ సైన్స్ ఆప్షనల్ సబ్జెక్టుతో సివిల్స్‌లో అగ్రస్థానాన్ని సాధించారు. అనుజ్ తొలి ప్రయత్నం లోనే 2024 సివిల్స్‌కు ఎంపికై ఢిల్లీ, కేంద్ర పాలిత ప్రాంత అడ్మినిస్ట్రేషన్‌లో గ్రూప్ బి ఆఫీసర్‌గా చేరారు. కానీ, రెండో ప్రయత్నంలో మాత్రం మొదటి ర్యాంకుతో తన కలల కొలువు సాధించారు.



### రాజేశ్వరికి రెండో ర్యాంకు....

తమిళనాడుకు చెందిన రాజేశ్వరి సువే రెండో ర్యాంకు సాధించారు. చెన్నైలోని అన్నా యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఈమె సివిల్స్‌లో సోషియాలజీని ఆప్షనల్ సబ్జెక్టుగా ఎంచుకున్నారు.

ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా నాలుగుసార్లు వైఫల్యం ఎదురైనా కుంగిపోలేదు. శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే దేశంలో అత్యంత కఠినమైన యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో దేశంలోనే రెండో ర్యాంకు సాధించి, అసాధ్యం అనే పదాన్ని సుసాధ్యం చేసి చూపించారు రాజేశ్వరి.

తమిళనాడులోని మదురై జిల్లా వాడిపట్టికి చెందిన రాజేశ్వరిది విద్యావంతుల కుటుంబం. తండ్రి మురుగేశన్ వ్యాపారవేత్త కాగా తల్లి ప్రభుత్వ కళాశాల ప్రొఫెసర్. ఇంట్లోని విద్యా వాతావరణం, కాలేజీ రోజుల్లో ఎన్‌సీసీ క్యాడెట్‌గా పొందిన క్రమశిక్షణే ఆమెను సివిల్స్ వైపు నడిపించాయి. చెన్నైలోని వెల్‌టెక్ మల్టీటెక్ ఇంజినీరింగ్ కాలేజీలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు.

రాజేశ్వరి ప్రిపరేషన్ శైలి ఆమె విజయంలో కీలక పాత్ర పోషించింది. ఆమె కేవలం పుస్తకాలను చదవడమే కాకుండా ప్రతి అంశంపైనా తనదైన శైలిలో షార్ట్ నోట్స్ తయారుచేసుకునేవారు. సమాజంపై అవగాహన పెంచుకునేందుకు సోషియాలజీని ఐచ్ఛికాంశంగా ఎంచుకున్నారు. దినపత్రికలను చదవడం ద్వారా వర్తమాన అంశాలపై పట్టు సాధించారు. ఇప్పటికే గ్రూప్-1 అధికారిగా డిప్యూటీ కలెక్టర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాజేశ్వరి విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లపై ఇంటర్వ్యూలో బోర్డు సభ్యులను మెప్పించారు. తెలియని ప్రశ్నలు ఎదురైనప్పుడు తడబడకుండా చాలా హుందాగా 'తెలియదు' అని చెప్పడం ఆమె నిజాయితీకి నిదర్శనం. రెండో ర్యాంకు వచ్చిన వారు సహజంగా ఐఏఎస్ ఎంచుకుంటారు. కానీ రాజేశ్వరి మాత్రం తన లక్ష్యం ఐపీఎస్ అని స్పష్టంగా చెప్పారు. ఎన్‌సీసీ రోజుల్లో యూనిఫాం ధరించినప్పుడు కలిగిన గర్వం, మహిళల భద్రత కోసం పనిచేయాలనే తపన తనను ఐపీఎస్ వైపు నడిపించాయని ఆమె చెప్పారు.

### ఐపీఎస్ నుంచీ ఐఏఎస్‌కు ...

యూపీఎస్‌సీ సివిల్స్ 2025 తుది ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు చెందిన జీను శ్రీజశ్వంత్‌చంద్ర 23వ ర్యాంక్ సాధించారు. 2023 సివిల్స్ ఫలితాల్లో శ్రీజశ్వంత్‌చంద్ర 162వ ర్యాంక్ సాధించి ఐపీఎస్ ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు ఎంపికయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో ఐపీఎస్ ట్రైనింగ్‌లో ఉన్నారు. ఎలాగైనా ఐఏఎస్ సాధించాలనే తపనతో మళ్లీ సివిల్స్‌కి సిద్ధమై ఈసారి సత్తా చాటి కల సాకారం చేసుకున్నారు.

### ఐదో ప్రయత్నంలో 55వ ర్యాంకు

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని సెంటినరీకాలనీకి చెందిన గూడెల్లి సృజన సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో 55వ ర్యాంక్ సాధించారు. ఆమె తన 5వ ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో విజయం సాధించారు. సృజన తండ్రి గూడెల్లి రాజేశం సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసీపీ-1లో జనరల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్సీ (కంప్యూటర్) విభాగంలో 2019లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. రాష్ట్ర గ్రూప్-1 పరీక్షల్లో 35వ ర్యాంక్ సాధించి డీఎస్పీగా ఎంపికయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారు.

### రాజీవ్ సివిల్స్ అభయహస్తం

కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) కింద సింగరేణి సంస్థ నిధులతో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకాన్ని రెండేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తోంది. పేద విద్యార్థులు యూపీఎస్సీ సివిల్స్‌లో ప్రిలిమ్స్‌కు ఉత్తీర్ణులై.. మెయిన్స్‌కు అర్హత సాధిస్తే ఈ పథకం కింద రూ.లక్ష, మెయిన్స్‌లో ఉత్తీర్ణులై... ఇంటర్వ్యూకు అర్హత సాధిస్తే మరో రూ.లక్ష సహాయంగా అందజేస్తున్నారు. ఈ దఫా సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన 202 మంది అభ్యర్థులకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఇందులో 51 మంది ఇంటర్వ్యూకు సెలెక్ట్ కాగా... వీరిలో 20 మంది తుది ఫలితాల్లో మంచి ర్యాంకులతో విజయం సాధించారు.

### ప్రవీణ్ 793వ ర్యాంక్

చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేసే నాయనమ్మ వద్ద పెరిగిన వ్యక్తి కెరీర్‌లో అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు సివిల్స్‌లో విజయం సాధించారు. ఆయనే ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన దైనంపల్లి ప్రవీణ్. తాజాగా విడుదలైన సివిల్స్ ఫలితాల్లో ప్రవీణ్ 793వ ర్యాంక్ సాధించారు. గతంలో గ్రూప్-1 పరీక్షల్లో 105వ ర్యాంక్ సాధించి డీఎస్పీగా ఎంపికైనప్పటికీ.. సివిల్స్‌లో చేరాలన్న ఆశయంతో కృషి చేసి అనుకున్నది సాధించారు.

### అన్నదమ్ముల విజయం

సివిల్స్‌లో నల్లగొండ జిల్లా చిట్యాలకు చెందిన సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన అన్నదమ్ములు విక్రమ్ సింహారెడ్డి, విజయ సింహారెడ్డి విజయం సాధించారు. విక్రమసింహారెడ్డికి 541 ర్యాంకు రాగా విజయసింహారెడ్డికి 682 ర్యాంకు లభించింది. అన్న విజయసింహారెడ్డి ప్రస్తుతం వనపర్తి జిల్లా ఖిల్లాగణపురం ఎంపీడీవోగా పనిచేస్తున్నారు. తమ్ముడు విక్రమ సింహారెడ్డి ఇటీవలే రాష్ట్రంలో నిర్వహించిన గ్రూప్-1లో సెలెక్ట్ అయి శిక్షణ పొందుతున్నారు. వీరిద్దరూ సివిల్స్ 5వ ప్రయత్నంలో సివిల్స్ సాధించారు.

**సివిల్స్ 2025 అభ్యర్థుల వివరాలు...**

| | |
|---|---|
| ❍ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు | 9,37,876 |
| ❍ ప్రిలిమినరీ పరీక్షకు హాజరైన వారు | 5,76,793 |
| ❍ మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించినవారు | 14,161 |
| ❍ ఇంటర్వ్యూకు అర్హత సాధించినవారు | 2736 |
| ❍ సివిల్ సర్వీసులకు ఎంపికైనవారు | 978 |

**Optionals- Success rate**

| Optional Subject | Appeared | Recommended | Success |
|---|---|---|---|
| Political Science (PSIR) | 1863 | 154 | 8.3% |
| Geography | 1322 | 95 | 7.2% |
| Sociology | 1245 | 115 | 9.2% |
| Anthropology | 1211 | 100 | 8.3% |
| History | 581 | 24 | 4.1% |
| Mathematics | 580 | 26 | 4.5% |
| Public Administration | 509 | 38 | 7.5% |
| Philosophy | 347 | 20 | 5.8% |
| Hindi Literature | 226 | 19 | 8.4% |
| Economics | 236 | 31 | 13.1% |

**2025 - Toppers - Optionals**

1. అనుజ్ అగ్నిహోత్రి (131589) ( MBBS) - Medicine
2. రాజేశ్వరి సువే వీ (4000040) (Engineering) - Sociology
3. అకాన్ష్ ధుల్ ( 3512521) ( B.Com) - Commerce&Accountancy
4. రాఘవ్ ఝుంఝుంవాలా ( 0834732) (BA (Hons) - Economics
5. ఇషాన్ భట్నగర్ ( 0409847) –(BA LLB(Hons) - Sociology
6. జిన్నియాఅరోరా(6410067) - Political Science & International Relations
7. అర్ రాజా మొహైదీన్ (0818306) - Anthropology
8. పక్షల్ సీక్రెట్ ( 0843487) - Economics
9. అస్తా జైన్ (0831647) - Political Science & International Relations
10. ఉజ్వల్ ప్రియాంక్ ( 1523945) - Sociology

# Previovs Paper

# APPSC Group-2 Mains

# జనరల్ స్టడీస్ పేపర్-2

**1. జాబితా-1 ని జాబితా-2తో సరిపోల్చండి మరియు క్రింద ఇచ్చిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.**

| జాబితా-1 (సోలార్ పార్క్) | జాబితా-2 (మెగావాట్లలో సామర్థ్యం) |
|---|---|
| ఎ. రామగిరి హైబ్రిడ్ సోలార్ విండ్ పార్క్ | 1. 1000 |
| బి. అనంతపురం-1 సోలార్ పార్క్ | 2. 160 |
| సి. కర్నూల్ సోలార్ పార్క్ | 3. 1500 |
| డి. అనంతపురం-2 సోలార్ పార్క్ | 4. 500 |

కోడ్‌లు :
1. ఎ-2,బి-3,సి-4,డి-1
2. ఎ-1,బి-2,సి-3,డి-4
3. ఎ-4,బి-2,సి-3,డి-1
4. ఎ-2,బి-3,సి-1,డి-4

**2. భారతదేశంలో అత్యధిక ఘన వ్యర్థాలను ఉత్పత్తి చేసే రాష్ట్రం?**
1. మహారాష్ట్ర　2. ఆంధ్రప్రదేశ్
3. ఉత్తరప్రదేశ్　4. పశ్చిమబెంగాల్

**3. జాబితా-1తో జాబితా-2 ను సరిపోల్చి క్రింద ఇచ్చిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.**

| జాబితా-1 సాలిడ్ వేస్ట్ నిర్వహణ రకం | జాబితా-2 ఫంక్షన్ |
|---|---|
| ఎ. దహనం | 1. పునర్వినియోగపరచదగిన వ్యర్థాలను కార్బన్ ఆధారిత ఇంధనాలుగా మార్చడం |
| బి. పైరోలిసిస్ | 2. వ్యర్థాలను కాల్చే ప్రక్రియ |
| సి. ప్లాస్మా గ్యాసిఫికేషన్ | 3. వ్యర్థాలను అత్యధిక ఉష్ణోగ్రతకు గురిచేయుట |
| డి. కంపోస్టింగ్ | 4. సేంద్రీయ వ్యర్థాలను జీవశాస్త్రపరంగా క్షీణింపచేసే ప్రక్రియ |

కోడ్‌లు :
1. ఎ-4,బి-3,సి-1,డి-2
2. ఎ-2,బి-1,సి-3,డి-4
3. ఎ-2,బి-3,సి-1,డి-4
4. ఎ-4,బి-3,సి-2,డి-1

**4. వీటిలో ఏది బ్యాక్టీరియాతో నశింపజేసే (బయోడిగ్రేడబుల్) వ్యర్థం కాదు?**
1. కూరగాయ తొక్కలు　2. పండ్లు
3. ఉన్ని　4. తగరం (టిన్)

**5. హిమాలయాలలోని గంగోత్రి హిమానీనదాలు కరిగిపోవటానికి కారణం**
1. ప్రపంచ తాపం (గ్లోబల్ వార్మింగ్)
2. క్లోరోఫ్లోరో కార్బన్లు
3. పార్టిక్యులేటెడ్ దుమ్ము
4. గ్రీన్‌హౌస్ వాయువులు

**6. వాహనాల ద్వారా ఉత్పత్తి చేయబడిన ఏ కాలుష్య కారకం రక్తం యొక్క ఆక్సిజన్ మోసే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది?**
1. సల్ఫర్ వాయువు　2. కార్బన్ డై ఆక్సైడ్
3. నైట్రోజన్ ఆక్సైడ్‌లు　4. కార్బన్ మోనాక్సైడ్

**7. జియోసింక్రోనస్ సాటిలైట్ లాంచ్ వెహికల్ (జిఎస్-ఎల్‌వి) లాంచర్లు ఏమి కలిగి ఉంటాయి?**
1. ఒక ఘన రాకెట్ మోటర్ దశ, ఒక ఎర్త్ స్టోరబుల్ ద్రవ దశ మరియు ఒక క్రయోజనిక్ దశ
2. మొదటి మరియు మూడవ దశ ఘన రాకెట్ మోటర్లు మరియు రెండవ మరియు నాల్గవ దశ ద్రవ రాకెట్ మోటర్లు
3. మూడు ద్రవ దశమోటర్లు మరియు ఒక ఘన దశ మోటార్లు
4. ఒక ద్రవ దశ మోటరు మరియు మూడు ఘన దశ మోటార్లు

**8. బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని వీటి సంయుక్త కృషితో అభివృద్ధి చేసారు.**
1. భారతదేశం మరియు యు.ఎస్.ఏ.
2. భారతదేశం మరియు రష్యా
3. భారతదేశం మరియు ఫ్రాన్స్
4. భారతదేశం మరియు జపాన్

**9. పెట్యా మరియు వాన్నాక్రై అనే పదాలు దేనికి సంబంధించినవి?**
1. మొబైల్ ఆప్‌లు　2. రాన్‌సమ్‌వేర్
3. వర్చువల్ రియాలిటీ　4. మినీ శాటిలైట్స్

**10. సిఐటిఇఎస్ (అంతరించిపోతున్న జంతుజాలం మరియు పక్షి జాతులలో అంతర్జాతీయ వాణిజ్యం పై సమావేశం) ఇలా కూడా అంటారు.**
1. జెనీవా సమావేశం
2. క్యోటో ప్రోటోకాల్
3. వాషింగ్టన్ సమావేశం
4. పారిస్ ఒప్పందం

**11. ఈ క్రింది రసాయనాలలో 1984లో భోపాల్ విపత్తులో విడుదల అయినది ఏది?**
1. క్లోరిన్
2. మిథైల్ ఐసో సైనైట్ (ఎమ్ఐసి)
3. అమ్మోనియా　4. హైడ్రోజన్ సల్ఫైడ్




**12. వ్యాఖ్యానం (ఎ) - జననత్వం అనేది జనాభాలో వ్యక్తుల పుట్టుకను సూచిస్తుంది.**
**వ్యాఖ్యానం (బి) - ఒక యూనిట్ సమయంలో ఒక స్త్రీ నుండి ఉత్పత్తి చేయబడిన వ్యక్తుల సంఖ్యగా జననత్వ రేటు వ్యక్తీకరించబడుతుంది.**
1. రెండు వ్యాఖ్యానాలు ఎ మరియు బి సరైనవి.
2. రెండు వ్యాఖ్యానాలు ఎ మరియు బి తప్పు.
3. వ్యాఖ్యానం ఎ సరైనది కానీ వ్యాఖ్యానం బి తప్పు
4. వ్యాఖ్యానం ఎ తప్పు కాని వ్యాఖ్యానం బి సరైనది.

**13. ఇన్-సిటు బయోరెమిడియేషన్, ఎక్స్-సిటు బయో రెమిడియేషన్ నుండి భిన్నంగా ఎలా ఉంటుంది?**
1. ఇది చాలా ఖరీదైనది మరియు కలుషితాల రవాణాలను కలిగి ఉంటుంది.
2. ఇది నేరుగా ప్రదేశము (సైటు) వద్ద కలుషితమైన పదార్థాన్ని బాగుచేస్తుంది.
3. ఇది సూక్ష్మజీవులకు బదులుగా రసాయనాలను ఉపయోగిస్తుంది.
4. దీనికి మరింత తవ్వక అవసరం.

**14. జనాభా సాంద్రత సాధారణంగా ఇలా వ్యక్తీకరించబడుతుంది.**
1. జనాభాలో మొత్తం వ్యక్తుల సంఖ్య
2. యూనిట్ ప్రాంతంలోని వ్యక్తుల సంఖ్య
3. జనాభా యొక్క భౌగోళిక పంపిణీ
4. నమూనా ప్రాంతంలోని వ్యక్తుల సంఖ్య

**15. క్రింది వాటిలో దోమ ద్వారా వ్యాప్తి కాని వ్యాధి ఏది?**
1. చికున్ గున్యా　2. లిష్మానియాసిస్
3. డెంగ్యూ　4. మలేరియా

**16. వ్యర్థాల సరిహద్దు ఆవల తరలింపుతో ముడిపడి ఉన్న ప్రపంచ సమస్య ఏమిటి?**
1. గ్రీన్‌హౌస్ వాయు విసర్జకాల తగ్గింపు
2. సుస్థిరమైన వ్యర్థాల నిర్వహణ
3. రీప్రాసెసింగ్ లేదా నిల్వ కోసం ప్రమాదకరమైన వ్యర్థాలను భౌతికంగా బదిలీ చేయడం.
4. అటవీ నాశనం మరియు ఎడారీకరణ నిర్మూలన.

**17. వాయు కాలుష్యం యొక్క సహజ మూలం అని దేనిని అనవచ్చు?**
1. ఫ్యాక్టరీ విసర్జకాలు
2. పవర్ స్టేషన్ పొగ
3. అడవి మంటలు
4. వాహన ఉద్గారాలు

**18. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ (డిబిటి) క్రింద స్వయం ప్రతిపత్తి గల సంస్థ (అటానమస్ ఇన్‌స్టిట్యూట్)**
1. సెంట్రల్ ఫుడ్ టెక్నాలాజికల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్
2. సెంట్రల్ గ్లాస్ సెరామిక్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్
3. సెంటర్ ఫర్ ఇన్నోవేటివ్ & అప్లైడ్ బయో ప్రాసెసింగ్
4. సెంటర్ ఫర్ సెల్యులార్ & మాలిక్యులర్ బయాలజీ

**19. జాబితా-1 నుండి జాబితా-2తో సరిపోల్చండి. మరియు క్రింద ఇచ్చిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.**

| జాబితా-1 (ఎమర్జింగ్ టెక్నాలజీ) | జాబితా-2 (శాస్త్రవేత్త) |
|---|---|
| ఎ. కృత్రిమ మేధస్సు | 1. కెవిన్ ఆస్టిన్ |
| బి. ఓపెన్ ఏఐ | 2. సామ్ ఆల్ట్‌మాన్ |
| సి. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) | 3. థామస్ పి. కౌడెల్ |
| డి. అగ్మెంటెడ్ రియాలిటీ | 4. అలాన్ ట్యూరింగ్ |

కోడ్‌లు :
1. ఎ-1,బి-3,సి-4,డి-2
2. ఎ-4,బి-2,సి-1,డి-3
3. ఎ-4,బి-2,సి-3,డి-1
4. ఎ-2,బి-4,సి-3,డి-1

**20. రేడియో ఖగోళ శాస్త్ర కేంద్రం ఎక్కడ ఉంది?**
1. ట్రాంబే　2. అహ్మదాబాద్
3. ధన్‌బాద్　4. ఊటీ

**21. వాదన (ఎ) - ధృవ అనేది భారతదేశపు అతిపెద్ద అణు పరిశోధన రియాక్టర్**
**కారణం (ఆర్) - అధునాతన హెవీ వాటర్ రియాక్టర్ ప్లూటోనియం ఉన్న ఖర్చు చేసిన ఇంధనాన్ని పెద్ద ఎత్తున వినియోగిస్తుంది.**
1. (ఎ) మరియు (ఆర్) సరైనవి మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవి మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు.
3. (ఎ) సరైనది కాని (ఆర్) సరైనది కాదు.
4. (ఎ) సరైనది కాదు కాని (ఆర్) సరైనది.

**22. వాదన (ఎ) - పెట్రోలుతో కలుపడానికి ఇథనాల్ ఉత్పత్తికి మిగులు ఆహార ధాన్యాల వినియోగాన్ని జాతీయ జీవ ఇంధన సమన్వయ కమిటీ ఆమోదించాలి.**
**కారణం (ఆర్) - మిగులు ఉత్పత్తి దశలో రైతులకు తమ ఉత్పత్తులకు సరైన ధర లభించని ప్రమాదం ఉంది.**
1. (ఎ) మరియు (ఆర్) సరైనవి మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవి మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు.
3. (ఎ) సరైనది కాని (ఆర్) సరైనది కాదు.
4. (ఎ) సరైనది కాదు కాని (ఆర్) సరైనది.

**23. భారతదేశంలో పోషకాహార లోపభారం పెరగటానికి క్రింది అంశాలలో ఏది ఎక్కువగా దోహదపడింది?**
1. స్వచ్ఛమైన నీరు అందుబాటులో లేకపోవటం.
2. నాణ్యత లేని ఆహారపు అలవాట్లు మరియు ఆహార అభద్రత.
3. ప్రక్రియ ద్వారా తయారుచేసిన (ప్రాసెస్) ఆహారపదార్థములను అధికంగా తీసుకోవడం.
4. పర్యావరణ కాలుష్యం పెరుగుదల.

**24. డిజిటల్ అరెస్ట్ అనగా ఏమి?**
1. నిందితుడు విదేశాలలో ఉన్నపుడు పోలీసులు చేసే అరెస్ట్
2. నిందితుడిని భౌతికంగా అరెస్ట్ చేయలేనపుడు పోలీసులు చేసే అరెస్ట్
3. నిందితుడికి కోర్టులు ముందస్తు బెయిల్ ఇచ్చినపుడు పోలీసులు చేసే అరెస్ట్
4. సైబర్ నేరగాళ్ళు బాధితులను భయపెట్టేందుకు వాడే వదం

**25. కొత్త మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ (ఎమ్ఎన్ఆర్ఇ) యొక్క లక్ష్యం**
ఎ. శక్తి భద్రత
బి. స్వచ్ఛ (క్లీన్) పవర్ వాటాలో పెరుగుదల
సి. శక్తి లభ్యత మరియు అందుబాటు
డి. శక్తి స్తోమత
ఇ. శక్తి సమానత్వం.
1. ఎ, బి మరియు డి మాత్రమే
2. ఎ,సి,డి మరియు ఇ మాత్రమే
3. పైవన్నీ　4. పైవేవీ కావు.

**26. ప్రపంచంలోకెల్లా భారతదేశం ............... అతిపెద్ద స్థాపించబడిన పవనశక్తిని కలిగి ఉంది.**
1. నాలుగవ　2. రెండవ
3. ఎనిమిదవ　4. ఆరవ

**27. అంగన్‌వాడి కార్యకర్తకు సంబంధించిన పథకం ఏది?**
1. ఎన్ఎమ్　2. ఎమ్ఎమ్యు
3. ఐసిడియస్　4. ఎన్‌హెచ్ఎమ్

**జవాబులు :**
1)4 2)1, 3)2, 4)4, 5)1, 6)4 7)1, 8)2, 9)2, 10)3, 11)2, 12)1, 13)2, 14)2, 15)2, 16)3, 17)3, 18)3, 19)2, 20)4, 21)3, 22)2, 23)2, 24)4, 25)3, 26)1, 27)3

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

**1. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత సోలార్ ఉత్పత్తులపై దిగుమతి సుంకాన్ని (టారిఫ్) ఎంత శాతానికి పెంచారు?**

1) 81% 2) 86%
3) 143% 4) 126%

వివరణ: భారత్ సోలార్ రంగానికి సబ్సిడీలు ఇస్తోందని ఆరోపిస్తూ, అమెరికా మార్కెట్లో సమతుల్యత కోసం ట్రంప్ 126% భారీ పన్ను విధించారు.

**2. అక్రమ వలసదారులకు వాణిజ్య డ్రైవింగ్ లైసెన్సులను నిరోధించేలా అమెరికాలో ప్రతిపాదించిన కొత్త బిల్లు పేరు ఏమిటి?**

1) ప్రతాప్ సింగ్ బిల్లు 2) డలీలా బిల్లు
3) ఇమ్మిగ్రేషన్ కంట్రోల్ బిల్లు
4) ట్రాఫిక్ సేఫ్టీ బిల్లు

వివరణ: 2024లో అక్రమ వలసదారుడైన ఒక ట్రక్కు డ్రైవర్ వల్ల జరిగిన ప్రమాదంలో గాయపడిన భారత సంతతి చిన్నారి డలీలా కోల్మన్' పేరు మీద ఈ బిల్లును ప్రతిపాదించారు.

**3. గూగుల్ ఇండియా సహకారంతో దేశంలోనే తొలిసారిగా 'ట్రాఫిక్యూర్' (Trafficur) అనే రియల్ టైమ్ ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థను ఏ నగరంలో ప్రవేశపెట్టారు?**

1) హైదరాబాద్ 2) పుణె
3) ముంబై 4) అమరావతి

వివరణ: రియల్ టైమ్ ట్రాఫిక్ పరిస్థితులను పర్యవేక్షించి, రద్దీని తగ్గించడానికి మహారాష్ట్ర ప్రభుత్వం గూగుల్ సహకారంతో పుణెలోని 550 జోన్లలో దీనిని ప్రారంభించింది.

**4. ఇండియా స్కిల్స్- 2025-26 సౌత్ రీజనల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ మొత్తం ఎన్ని పతకాలు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది?**

1) 10 2) 15
3) 20 4) 23

వివరణ: హైదరాబాద్లో జరిగిన ఈ పోటీల్లో ఏపీ రెండు బంగారు, ఎనిమిది వెండి, మూడు కాంస్య పతకాలతో కలిపి మొత్తం 23 పతకాలు సాధించింది.

**5. బయోటెక్నాలజీ విభాగం (DBT) 40వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన AI-ఆధారిత బయోటెక్ ప్రొడక్ట్ డేటా పోర్టల్ పేరు ఏమిటి?**

1) సురక్ష 2) సుజ్విక (SUJVIKA)
3) బయో-టెక్ 4) వికాస్

వివరణ: పరిశోధన సామర్థ్యాన్ని పెంచడానికి మరియు 2047 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల బయో ఎకానమీ సాధించడమే లక్ష్యంగా SUJVIKA పోర్టల్ను ప్రారంభించారు.

**6. బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో భారత్ సహా 40 దేశాల నుంచి కోళ్లు, గుడ్ల దిగుమతులపై ఏ దేశం పూర్తి నిషేధం విధించింది?**

1) అమెరికా 2) సౌదీ అరేబియా
3) ఇజ్రాయెల్ 4) జపాన్

వివరణ: అంతర్జాతీయంగా వైరస్ వ్యాప్తి చెందుతున్నందున సౌదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది, అయితే వేడి చేసిన ఉత్పత్తులకు మినహాయింపు ఇచ్చింది.

**7. రక్తనిధి (Blood Banks) కేంద్రాల్లో హెచ్ఐవీ, హెపటైటిస్ వంటి వైరస్లను ముందే గుర్తించే ఏ పరీక్షను తప్పనిసరి చేయాలని సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది?**

1) ఎలిసా టెస్ట్
2) న్యూక్లిక్ యాసిడ్ యాంప్లిఫికేషన్ టెస్టింగ్ (NAT)
3) రాపిడ్ యాంటిజెన్ టెస్ట్
4) బ్లడ్ కల్చర్ టెస్ట్

వివరణ: సురక్షిత రక్తం పొందడం రాజ్యాంగంలోని 21వ అధికరణం కింద జీవించే హక్కులో భాగమని, వ్యాధులను గుర్తించడానికి 'నాట్' (NAT) పరీక్ష తప్పనిసరి చేయాలని పిటిషనర్ కోరారు.

**8. వ్యవసాయ సంవత్సరం (AY) 2024-25లో భారతదేశ ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎన్ని లక్షల మెట్రిక్ టన్నులకు (LMT) చేరుకుందని అంచనా వేయబడింది?**

1) 3577.3 LMT 2) 254.3 LMT
3) 362.08 LMT 4) 3323 LMT

జవాబు: 1) 3577.3 LMT,

**9. జమ్మూ కాశ్మీర్‌లోని ఛటర్గాలా పాస్ వద్ద BRO నిర్వహించిన మంచు తొలగింపు మరియు రెస్క్యూ ఆపరేషన్ ఏ ప్రాజెక్ట్ కింద జరిగింది?**

1) ప్రాజెక్ట్ హిమశక్తి 2) ప్రాజెక్ట్ సంపర్క్
3) ప్రాజెక్ట్ విజయ్ 4) ప్రాజెక్ట్ సేవ

సమాధానం: 2

**10. 2026 గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎవరు హాజరయ్యారు?**

1) ఆంటోనియో కోస్టా
2) ఉర్సులా వాన్ డెర్ లేయన్
3) జో బైడెన్
4) ఇమ్మాన్యుయేల్ మాక్రాన్

సమాధానం: 1,2



**11. 2030 నాటికి 500 GW అశిలాజ ఇంధన విద్యుత్ సామర్థ్యాన్ని చేరుకోవడానికి ఎంత నిధులు అవసరమని అంచనా వేశారు?**

1) 100-150 బిలియన్ డాలర్లు
2) 200-250 బిలియన్ డాలర్లు
3) 300-350 బిలియన్ డాలర్లు
4) 400-450 బిలియన్ డాలర్లు

సమాధానం: 3

**12. ఆపరేషన్ సహ్యాద్రి చెక్‌మేట్ ద్వారా ఏ రకమైన మాదకద్రవ్యాన్ని తయారు చేసే రహస్య ల్యాబ్‌ను DRI ధ్వంసం చేసింది?**

1) హెరాయిన్ 2) కొకైన్
3) మెఫెడ్రోన్ 4) గంజాయి

సమాధానం: 3

**13. 450 కోట్లతో నిర్మించ తలపెట్టిన మాతాబారి టూరిజం సర్క్యూట్ ఏ రాష్ట్రంలో ఉంది?**

1) అస్సాం 2) మేఘాలయ
3) మణిపూర్ 4) త్రిపుర

సమాధానం: 4

**14. డాన్ బ్రాడ్మన్ ఉపయోగించిన ఏ అపురూపమైన వస్తువు వేలంలో రూ. 4.21 కోట్లు పలికింది?**

1) క్రికెట్ బ్యాట్ 2) బ్యాగీ గ్రీన్ టోపీ
3) గ్లోవ్స్ 4) జెర్సీ

సమాధానం: 2

**15. 2025లో మొబైల్ యాప్ డౌన్‌లోడ్‌లలో ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన దేశం ఏది?**

1) అమెరికా 2) చైనా
3) భారతదేశం 4) ఇండోనేషియా

సమాధానం: 3

**16. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఉమ్మడి పౌర స్మృతి (UCC) అమలుకు గుర్తుగా ఏ రోజున యుసిసి దినోత్సవం జరుపుకుంది?**

1) జనవరి 26 2) జనవరి 27
3) జనవరి 28 4) ఫిబ్రవరి 1

సమాధానం: 2

**17. అంతర్జాతీయ డేటా గోప్యతా దినోత్సవం (International Data Privacy Day) ఏ రోజున నిర్వహిస్తారు?**

1) జనవరి 15 2) జనవరి 24
3) జనవరి 26 4) జనవరి 28

సమాధానం: 4

**18. 2024-25 ఆర్థిక సంవత్సరంలో యూరోపియన్ యూనియన్‌తో భారత మొత్తం వస్తువుల వాణిజ్యం విలువ ఎంత?**

1) 100 బిలియన్ డాలర్లు
2) 136 బిలియన్ డాలర్లు
3) 150 బిలియన్ డాలర్లు
4) 180 బిలియన్ డాలర్లు

సమాధానం: 2

**19. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ISS)ను సందర్శించిన వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాకు ప్రభుత్వం ఏ అత్యున్నత శౌర్య పురస్కారాన్ని ప్రకటించింది?**

1) కీర్తి చక్ర 2) శౌర్య చక్ర
3) అశోక చక్ర 4) పరమ వీర చక్ర

జవాబు: జ) అశోక చక్ర.

**20. పెసా (PESA) యాక్ట్ స్టేట్ ర్యాంకింగ్స్ 2024-25లో యాస్పిరెంట్ (Aspirant) విభాగంలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం ఏది?**

1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) గుజరాత్ 4) మహారాష్ట్ర

జవాబు: 2) ఆంధ్రప్రదేశ్.

**21. అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ(GDP) వృద్ధి అంచనాను 6.6 శాతం నుండి ఎంతకు సవరించింది?**

1) 7.0 శాతం 2) 7.3 శాతం
3) 7.5 శాతం 4) 8.1 శాతం

జవాబు: 2) 7.3 శాతం.

**22. సుమారు 20 ఏళ్ల పాటు బీబీసీ (BBC) బ్యూరో చీఫ్ గా వ్యవహరించి, 2005లో పద్మభూషణ్ అందుకున్న ఏ ప్రముఖ జర్నలిస్ట్ ఇటీవల కన్నుమూశారు?**

1) విలియం ఫోగ్ 2) పీయూష్ గోయల్
3) మార్క్ టులీ 4) ఎం. ఎన్. రాయ్

జవాబు:
3) మార్క్ టులీ.



N.Jagadeesh,
Content Writer
V. J. Study Circle

## విశ్వ విజేత భారత్



ఐసీసీ టీ20 ప్రపంచకప్ చరిత్రలో మరే జట్టుకూ సాధ్యం కాని విధంగా, కోట్లాది మంది అభిమానుల కలను సాకారం చేస్తూ , అహ్మదాబాద్లోని నరేంద్ర మోడీ స్టేడియంలో డిఫెండింగ్ చాంపియన్గా బరిలోకి దిగిన భారత్ ఫైనల్ పోరులో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో మట్టికరిపించి ట్రోఫీని నిలబెట్టుకుంది. స్వదేశంలో ఈ ట్రోఫీ గెలిచిన మొదటి జట్టుగా రికార్డు సాధించింది. భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల రికార్డు స్కోరు చేసింది. ఛేదనలో కివీస్ 19 ఓవర్లలో 159కే కుప్పకూలింది. బుమ్రాకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', శాంసన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ' అవార్డులు దక్కాయి. టోర్నీ ఆసాంతం దారుణంగా విఫలమై తీవ్ర విమర్శలెదుర్కొన్న అభిషేక్ శర్మ.. అభిమానులు ఆశించినట్టుగానే ఫైనల్స్‌లో విధ్వంసం సృష్టించాడు. సంజూ మరోసారి భారీ స్కోరు చేశాడు.

సంక్షిప్త స్కోర్లు వివరాలు...

భారత్: 20 ఓవర్లకు 255/5 (సంజూ 89, ఇషాన్ 54, నీషమ్ 3/46); న్యూజిలాండ్: 20 ఓవర్లకు 159 ఆలౌట్ (సీఫర్ట్ 52, శాంట్నర్ 43, బుమ్రా 4/15, అక్షర్ 3/27)

పరిమిత ఓవర్ల క్రికెట్లో భాగంగా ఐసీసీ నిర్వహించే వన్డే, టీ20 ప్రపంచకప్పుల్లో టీమ్ఇండియా 5వ ట్రోఫీ సాధించింది. 1983, 2011 (వన్డేల్లో), 2007, 2024, 2026 (టీ20)లో భారత్ కప్పు గెలిచింది. చాంపియన్స్ ట్రోఫీతో కలుపుకుంటే మొత్తంగా 8వ టైటిల్. 2022 (కివీస్తో సంయుక్తంగా), 2013, 2025లో భారత్ విజేతగా నిలిచింది. ఈ జాబితాలో ఆస్ట్రేలియా (10) అగ్రస్థానంలో ఉండగా తర్వాతి స్థానం భారత్‌దే.

- ఈ టోర్నీలో రెండుసార్లు ఫైనల్ చేరి టైటిల్ గెలువని మూడో జట్టు (2007, 2022లో పాక్, 2009, 2012లో శ్రీలంక) కివీస్.
- ప్రైజ్మనీ విజేత భారత్‌కు రూ. 27.48 కోట్లు, రన్నరప్: న్యూజిలాండ్‌కు రూ. 14.65 కోట్లు
- 2007లో ధోనీ, 2024లో రోహిత్ నేతృత్వంలోనూ భారత్‌కు టైటిల్స్ దక్కాయి. ఇప్పుడు 2026లో సూర్యకుమార్ కెప్టెన్సీలో ట్రోఫీ సాధించింది.

**ఈ వరల్డ్ కప్ రికార్డులు**

- అత్యధిక పరుగులు 383-సాహిబ్జాదా ఫర్హాన్ (పాకిస్థాన్),
- అత్యధిక వ్యక్తిగత స్కోరు 110- యువరాజ్ శర్మ (కెనడా)
- అత్యధిక వికెట్లు 14- జస్ప్రీత్ బుమ్రా (భారత్)
- ఫాస్టెస్ట్ సెంచరీ 33 బంతుల్లో 1ఫిన్ అలెన్ (న్యూజిలాండ్)
- అత్యధిక సిక్సర్లు 24- సంజూ శాంసన్ (భారత్)
- అత్యధిక ఫోర్లు 37-సాహిబ్జాదా ఫర్హాన్ (పాకిస్థాన్)
- బెస్ట్ బౌలింగ్ 5/20-రొమారియో షెఫర్డ్ (వెస్టిండీస్)
- జట్ల అత్యధిక స్కోర్లు భారత్ 256 /4 (జింబాబ్వేపై)

# డియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 జె.ఎల్., జాగ్రఫీ



### ఆంధ్రప్రదేశ్-భూస్వరూపాలు, శీతోష్ణస్థితి

**1. ఆంధ్రప్రదేశ్-ప్రధాన భూస్వరూపాలు అని వేటిని అంటారు?**
ఎ. తూర్పు కనుమలు    బి. తూర్పు మైదానాలు
సి. దక్కన్ పీఠభూమి
1. ఎ మరియు బి    2. బి మరియు సి
3. ఎ మరియు సి

**2. ప్రపంచంలోనే ఎత్తైన పీఠభూమి అని దేనిని అంటారు?**
1. టిబెట్ పీఠభూమి    2. మాల్వా పీఠభూమి
3. చోటా నాగ్‌పూర్ పీఠభూమి
4. దక్కన్ పీఠభూమి


**3. ఆంధ్ర తీరప్రాంతాన్ని ఎన్ని జిల్లాలుగా ఉన్నాయి?**
1. 5 జిల్లాలు    2. 9 జిల్లాలు
3. 26 జిల్లాలు    4. 28 జిల్లాలు

**4. తూర్పు కనుమలలోనే ఎత్తైన శిఖరం ఏది?**
ఎ. ఆరోమ కొండ    బి. జిందగడ్
సి. దొడబెట్ట    డి. అనైముడి
1. ఎ మరియు సి    2. బి మరియు సి
3. ఎ, మరియు బి    4. సి మరియు డి

**5. క్రింది వాటిని జతపరుచుము**
1. ఏలూరు    ఎ. వెలికొండలు
2. గుంటూరు    బి. మొఘల్‌రాజపురం
3. ఎన్.టి.ఆర్.    సి. కోటప్పకొండ
4. నెల్లూరు    డి. పాపికొండలు
1. 1-డి,2-సి,3-బి,4-ఎ
2. 1-ఎ,2-బి,3-సి,4-డి
3. 1-సి,2-డి,3-బి,4-ఎ
4. 1-బి,2-డి,3-ఎ,4-సి

**6. ఆంధ్రప్రదేశ్ తీరకోస్తా మైదానాన్ని ఏ పేరుతో పిలుస్తారు?**
1. చోళ మండలం    2. సర్కార్ తీరం
3. ఉత్కల్    4. కొంకణ్

**7. క్రింది వాటిని పరిశీలింపుము.**
ప్రతిపాదన (ఎ) : పులికాట్ సరస్సు ఉప్పునీటి సరస్సు
కారణం (ఆర్) : ఇది బంగాళాఖాతం చే ఆవరించబడి ఉన్న సరస్సు.
1. (ఎ) సరైనది కాని (ఆర్) సరైనది కాదు.
2. (ఎ) సరైనది కాదు కాని (ఆర్) సరైనది
3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు.
4. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ




**8. పులికాట్ సరస్సు ఏ జిల్లాలో ఉంది.**
ఎ. నెల్లూరు జిల్లా    బి. సూళ్ళూరు పేట
సి. కావలి    డి. ప్రకాశం
1. ఎ మరియు బి    2. ఎ మరియు సి
3. సి మరియు డి    4. బి మరియు సి

**9. ఆంధ్రా కాశ్మీర్ అని దేనిని పిలుస్తారు?**
1. హార్స్‌లీ కొండలు    2. లంబసింగి
3. అరకులోయ    4. రిషికొండ

**10. క్రింది వానిని జతపరుచుము.**
1. పాలకొండలు    ఎ. కడప
2. శేషాచలం కొండలు    బి. చిత్తూరు
3. మడక్ శిరకొండలు    సి. అనంతపురం
4. ఎర్రమల కొండలు    డి. నంద్యాల
1. 1-డి,2-సి,3-బి,4-ఎ
2. 1-సి,2-డి,3-బి,4-ఎ
3. 1-ఎ,2-బి,3-సి,4-డి
4. 1-బి,2-డి,3-ఎ,4-సి

**11. మాన్‌సూన్ అనే పదం ఏ భాష పదం నుండి వచ్చింది?**
1. ఆంగ్లం    2. అరబిక్
3. గ్రీకు    4. మౌసమ్

**12. మౌసమ్ అనే పదం ఏ భాష పదం నుండి వచ్చింది?**
1. ఆంగ్లం    2. అరబిక్
3. గ్రీకు    4. ఉర్దు

**13. మాన్‌సూన్ అనే పదం ఏ పదం నుండి వచ్చింది?**
1. అరబిక్    2. ఆంగ్లం
3. మౌసమ్    4. గ్రీకు

**14. మామిడిపండ్లు త్వరగా పక్వానికి (పండటానికి) సహాయం అవుతున్న జల్లులు ఏవి?**
1. తొలకరి జల్లులు    2. కాలా బైసాఖి
3. చెర్రీబ్లోసమ్స్    4. మామిడిజల్లులు

**15. భారతదేశ శీతోష్ణస్థితి ఏ రకానికి చెందినది?**
1. రుతుపవన శీతోష్ణస్థితి    2. సవన్నా శీతోష్ణస్థితి
3. టండ్రా శీతోష్ణస్థితి    4. ఆయనరేఖ శీతోష్ణస్థితి

**16. ఎడారి ప్రాంతాలలో ఉష్ణమాపకంలో దేనితో కొలుస్తారు?**
1. ఆల్కహాలు    2. పాదరసం
3. సీసం    4. మాంగనీస్

**17. ఈశాన్య రుతుపవనాల కాలాన్ని ఏమని పిలుస్తారు?**
1. పురోగమన రుతుపవన కాలం
2. నైరుతి రుతుపవన కాలం
3. తిరోగమన రుతుపవన కాలం
4. శీతాకాలం

**18. క్రింది వాటిని జతపరుచుము**
1. కాలభైసాకి    ఎ. భారత వాయువ్యం
2. మామిడి జల్లులు    బి. కర్ణాటక
3. తొలకరి జల్లులు    సి. కేరళ
4. లూ    డి. పశ్చిమ బెంగాల్
1. 1-సి,2-డి,3-బి,4-ఎ
2. 1-బి,2-డి,3-సి,4-డి
3. 1-ఎ,2-బి,3-సి,4-డి
4. 1-డి,2-సి,3-బి,4-ఎ

**19. భారతదేశంలోని రుతువులను గుర్తించుము.**
ఎ. నైరుతి రుతుపవన కాలం
బి. ఈశాన్య రుతుపవన కాలం
సి. శీతాకాలం    డి. వేసవి కాలం
1. ఎ మరియు బి    2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి    4. ఎ,బి,సి మరియు డి

**20. భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే కారకాలు ?**
ఎ. అక్షాంశం    బి. ఎత్తు
సి. పీడనం    డి. పవనాలు
1. ఎ,బి,సి మరియు డి    2. ఎ,బి మరియు సి.
3. ఎ మరియు సి    4. బి మరియు సి

**జవాబులు :** 1)4, 2)1, 3)2, 4)3, 5)1, 6)2, 7)4, 8)1, 9)2, 10)3, 11)1, 12)2, 13)3, 14)4, 15)1, 16)2, 17)3, 18)4, 19)4, 20)1



**పాదం సుధాకర్**
ఫ్యాకల్టీ:9849972622

# ఇండియన్‌పాలిటి భారత ప్రధానమంత్రి



### ప్రధానమంత్రి నియామకం

(గత వారం తరువాయి...)

1979లో మొదటిసారిగా ఈ వివేకాధికారాన్ని రాష్ట్రపతి Neelam Sanjiva Reddy వినియోగించి, జనతా పార్టీ ప్రభుత్వం కూలిన తర్వాత కూటమి నాయకుడు Charan Singh ను ప్రధానమంత్రిగా నియమించారు.

**హఠాత్తుగా మరణించిన సందర్భం**

ప్రధానమంత్రి ఆకస్మికంగా మరణించి, స్పష్టమైన వారసుడు లేకపోతే కూడా రాష్ట్రపతి తన స్వవివేకాన్ని వినియోగించవచ్చు. 1984లో Indira Gandhi హత్యకు గురైనప్పుడు, అప్పటి రాష్ట్రపతి Zail Singh సంప్రదాయాన్ని పక్కనపెట్టి Rajiv Gandhi ను ప్రధానమంత్రిగా నియమించారు. తరువాత కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఆయనను ఏకగ్రీవంగా నాయకుడిగా ఎన్నుకుంది.

**మెజారిటీ నిరూపణ**

1980లో ఢిల్లీ హైకోర్టు తీర్పు ప్రకారం, ప్రధాన మంత్రిగా నియమించే ముందు లోక్‌సభలో మెజారిటీ నిరూపించాల్సిన అవసరం లేదు. ముందుగా నియమించి, తరువాత సముచిత సమయంలో మెజారిటీ నిరూపించమని అడగవచ్చు. ఈ విధంగా ప్రధాన మంత్రులుగా నియమించబడిన వారు:

- Charan Singh (1979)
- V. P. Singh (1989)
- Chandra Shekhar (1990)
- P. V. Narasimha Rao (1991)
- Atal Bihari Vajpayee (1996, 1998)
- H. D. Deve Gowda (1996)
- I. K. Gujral (1997)

1997లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, పార్లమెంట్ ఏ సభలోనూ సభ్యుడు కాని వ్యక్తిని గరిష్ఠంగా ఆరు నెలలపాటు ప్రధానమంత్రిగా నియమించవచ్చు. ఆ



కాలంలో ఆయన ఏదో ఒక సభకు సభ్యుడిగా ఎన్నిక కాలేకపోతే, పదవి కోల్పోతారు.

**ప్రమాణ స్వీకారం, పదవీకాలం, వేతనం**

ప్రధానమంత్రి పదవిలోకి ప్రవేశించే ముందు రాష్ట్రపతి ఆయనకు పదవి ప్రమాణం మరియు రహస్య ప్రమాణం చేయిస్తారు.

1. భారత రాజ్యాంగానికి నిజమైన విశ్వాసం మరియు విధేయత చూపుతానని
2. భారతదేశ సార్వభౌమత్వం మరియు సమగ్రతను కాపాడుతానని
3. తన బాధ్యతలను నిష్ఠగా నిర్వర్తిస్తానని
4. భయం, అనుకూలత, మమకారం లేదా ద్వేషం లేకుండా న్యాయం చేస్తానని

**పదవీకాలం**

ప్రధానమంత్రికి స్థిరమైన పదవీకాలం లేదు. ఆయన రాష్ట్రపతి ఇష్టప్రకారం పదవిలో ఉంటారు. కానీ లోక్‌సభలో మెజారిటీ మద్దతు ఉన్నంతకాలం రాష్ట్రపతి తొలగించలేరు. విశ్వాసం కోల్పోతే రాజీనామా చేయాలి లేదా రాష్ట్రపతి తొలగించవచ్చు.

**వేతనం**

ప్రధానమంత్రికి వేతనం మరియు భత్యాలను పార్లమెంట్ నిర్ణయిస్తుంది. ఆయనకు పార్లమెంట్ సభ్యుడికి లభించే వేతనం తో పాటు అదనపు సౌకర్యాలు, నివాసం, ప్రయాణ భత్యం, వైద్య సదుపాయాలు లభిస్తాయి.

**ప్రధానమంత్రి అధికారాలు మరియు విధులు**

**ప్రధాన మంత్రి మంత్రి మండలి.**

ప్రధాన మంత్రి కేంద్ర ప్రభుత్వాధిపతి. కేంద్ర మంత్రి మండలికి అధ్యక్షుడు. ఇతనికి విశేషమైన అధికారాలు, విస్తృతమైన విధులు ఉన్నాయి. అయితే, రాజ్యాంగంలో ఈ అధికారాల గురించి ప్రత్యేకంగా పేర్కొనలేదు.

**ప్రధానమంత్రి - మంత్రి మండలి**

- మంత్రి మండలి ఎంపికలో ప్రధానిదే అంతిమ అధికారం. మంత్రి మండలిలో మార్పులు, చేర్పులు ప్రధాన మంత్రి ఇష్టాయిష్టాలపైన ఆధారపడి ఉంటుంది.
- మంత్రులకు శాఖలను కేటాయిస్తాడు.
- మంత్రి మండలికి అధ్యక్షత వహిస్తాడు.
- సక్రమంగా పనిచేయని మంత్రులను రాజీనామా చేయమని కోరతాడు. అలాగే, అలాంటి మంత్రులను తొలగించమని రాష్ట్రపతికి సలహా యిస్తాడు.
- లోక్సభ నాయకుడు.
- ప్రధానిమంత్రి లోక్సభలో సభ్యుడైతే, లోక్సభకు నాయకుడిగా వ్యవహరిస్తా
- లోక్సభలో ప్రధాన వక్తగా (Spokes person) ఉంటారు.
- ప్రధాని సలహా మేరకే రాష్ట్రపతి లోక్సభను రద్దు చేస్తాడు.
- పార్లమెంటు సమావేశాలు, దీర్ఘకాలిక వాయిదా మొదలగు అంశాలపై రాష్ట్రపతికి సలహాలిస్తాడు.
- రాష్ట్రపతికి, మంత్రి మండలికి అనుసంధాన కర్త
- ప్రకరణ 78 ప్రకారం, ప్రభుత్వానికి సంబంధించిన అన్ని నిర్ణయాలను రాష్ట్రపతికి తెలియచేస్తాడు.
- రాష్ట్రపతి కోరిన సమాచారమును, ఇతర అంశాలను రాష్ట్రపతికి తెలియజేస్తాడు.
- దేశంలో అన్ని ముఖ్య నియామకాలు ప్రధాని నిర్ణయం మేరకే జరుగుతాయి.
- క్యాబినెట్ ముఖ్య కమిటీలైన నియామకాల కమిటీ, రాజకీయ వ్యవహారాల కమిటీ, అంతర్జాతీయ వ్యవహారాల కమిటీకి చైర్మన్ గా ఉంటారు.



**సత్య ఇర్గదిండ్ల**
9177323403

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**ఫిబ్రవరి 22 - ఫిబ్రవరి 28**

- ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా నౌక భారత్లోని విశాఖపట్నంలో ఫిబ్రవరి 18 నుంచి 25 వరకు జరిగిన మిలాన్ 2026 నౌకాదళ విన్యాసాల్లో పాల్గొని తిరిగి వెళ్తుండగా శ్రీలంక తీరంలో అమెరికా జలాంతర్గామి టోర్పెడోను ప్రయోగించి ముంచివేయటంతో అందులోని 80 మందికిపైగా మకణించారు.
- ఇరాన్ బేషరతుగా లొంగిపోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు.
- ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీని ఇజ్రాయెల్ బ్లూ స్పారో క్షిపణితో అంతం చేసినట్టు వెలుగులోకి వచ్చింది.
- అమెరికా, ఇజ్రాయెల్, యూరప్, వాటికి మద్దతు ఇచ్చే దేశాల నౌకలకు హొర్ముజ్ జలసంధి ద్వారా ప్రయాణించే అనుమతిని ఇవ్వమని ఇరాన్ స్పష్టం చేసింది.
- హోర్ముజ్ జలసంధిలో భారతీయ చమురు నౌకలను అడ్డుకోవడం లేదని ఇరాన్ డిప్యూటీ విదేశాంగ శాఖ మంత్రి సయీద్ ఖటిబ్జాదే తెలిపారు.
- ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా యుద్ధం చేస్తాయన్న విషయం ప్రధాని నరేంద్ర మోదీకి ముందుగా తెలియదని భారత్లో ఇజ్రాయెల్ దౌత్యవేత్త రూవెన్ అజార్ వెల్లడించారు.
- భారత్, చైనా ప్రపంచ శక్తులుగా ఎదగకుండా అడ్డుకోడానికే అమెరికా తమపై యుద్ధానికి దిగిందని భారత్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఆలీ ఖమేనీ ప్రత్యేక ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీం ఇలాహీ తెలిపారు.
- చైనా తన రక్షణ బడ్జెట్ను 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 277 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.23.13 లక్షల కోట్లు) పెంచింది.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై విధించిన సుంకాలను తిరిగి చెల్లించాల్సిందేనని ట్రేడ్ కోర్టు తీర్పు ఇచ్చింది.
- ఇరాన్ కొత్త అత్యున్నత నేత (సుప్రీంలీడర్) గా మొజ్తాబా ఖమేనీ ఎన్నికయ్యారని 'ఇరాన్ ఇంటర్నేషనల్' వార్తాసంస్థ వెల్లడించింది.
- ఇరాన్‌పై అమెరికా నేతృత్వంలో జరుగుతున్న దాడులను చైనా ఖండించింది.
- పాకిస్తాన్‌లోని కీలక సైనిక స్థావరాలపై అఫ్గానిస్థాన్ సైన్యం డ్రోన్లతో దాడి చేసింది.

## రాష్ట్రీయం

**ఫిబ్రవరి 22 - ఫిబ్రవరి 28**

- టీటీడీ ఈవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు స్వీకరించారు.
- మనుషులకు, వన్యప్రాణులకు మధ్య సంఘర్షణ నివారించే దిశగా అటవీశాఖ ప్రతిష్టాత్మకంగా హీలింగ్ అండ్ నుచరింగ్ యూనిట్స్ ఫర్ మానిటరింగ్, ఎయిడ్ అండ్ నర్సింగ్ ఆఫ్ వైల్డ్లైఫ్ (హనుమాన్) ప్రాజెక్టును రూపకల్పన చేసింది.
- తెలంగాణ నూతన గవర్నర్గా శివ ప్రతాప్ శుక్లా నియమితులయ్యారు. ప్రస్తుత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మహారాష్ట్ర గవర్నర్గా నియమించారు.
- ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ ను నియమించారు.
- టెన్నిస్ క్రీడాకారుడు మైనేని సాకేత్ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులయ్యారు.







- మహిళల భద్రత లక్ష్యంగా 'ఆమె కోసం నిలబడండి (స్టాండ్ విత్ హర్)' అనే వినూత్న కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభిస్తోంది. మహిళలపై జరిగే హింసను నిరోధించడంలో పురుషులు బాధ్యత తీసుకోవాలనేది దీని లక్ష్యం.
- ప్రముఖ రచయిత, అనువాదకుడు ముక్తవరం పార్థసారథి(82) మరణించారు.

## జాతీయం

**ఫిబ్రవరి 22 - ఫిబ్రవరి 28**

- 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకాన్ని నిషేధిస్తూ కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.
- పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలపై కొన్ని వార్తా సంస్థల అనవసర సంచలనాత్మక కథనాల నేపథ్యంలో టీవీ న్యూస్ ఛానళ్ల టీఆర్పీ రిపోర్టింగ్ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలని కేంద్రం ఆదేశించింది.
- మహారాష్ట్రలో మతమార్పిడి నిరోధక చట్టం ముసాయిదాకు కేబినెట్ ఆమోదం తెలిపింది
- తెలంగాణకు చెందిన ప్రముఖ విద్యావేత్త, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) మాజీ చైర్మన్ మామిడాల జగదీశ్ కుమార్ ప్రతిష్మాత్మకమైన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎమ్), కోల్కతా గవర్నర్ల బోర్డు చైర్మన్‌గా నియమితులయ్యారు. జగదీశ్ కుమార్ 2022- 2025 వరకు యూజీసీ చైర్మన్‌గా ఎన్నో సంస్కరణలు తెచ్చారు.
- కర్ణాటక పోలీసుశాఖలో ఆర్డర్లీ విధానాన్ని రద్దు చేశారు. బ్రిటీషువారి హయాంలో సీనియర్ అధికారుల ఇళ్లలో కానిస్టేబుళ్లు వ్యక్తిగత పనులను చేయాల్సి వచ్చేది. ఈ పనులకు పోలీసు శాఖ ఉన్నతాధికారులు పోలీసు సిబ్బందిని వినియోగించేవారు. దీనినే ఆర్డర్లీ విధానం అంటారు.



- కర్ణాటక సీఎం సిద్దరామయ్య ఆర్థికమంత్రి హోదాలో రాష్ట్ర చరిత్రలో 17వ బడ్జెటు ప్రవేశపెట్టారు.
- ఇరాన్ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతికి భారత్ సంతాపం తెలిపింది.
- ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, మాజీ దౌత్యవేత్త హరికృష్ణన్ దువా(88) కన్నుమూశారు.
- ప్రధాని మోదీ యూట్యూబ్ చానలుకు అత్యధికంగా 3కోట్ల మంది సబ్స్క్రైబర్లు నమోదయ్యారు.
- కేంద్ర మాజీ మంత్రి ఉన్నికృష్ణన్ కన్నుమూశారు.
- పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. భారత్ ఎప్పుడూ శాంతి, సుస్థిరతలనే కోరుకుంటుందని ప్రధాని మోదీ చెప్పారు.
- మహిళల్లో గర్భాశాయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్) నివారణ చర్యల్లో భాగంగా దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిలోనూ వైరస్(హెచ్పీవీ) టీకా పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది
- భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ- అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైసినా డైలాగ్ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు ఫిన్లాండ్ దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ సహా 110 దేశాలకు చెందిన 2,700మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ సదస్సులో 'సాంకేతికత- సుపరిపాలన-భవిష్యత్' అనే అంశాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఉపన్యాసం చేశారు. రియల్ టైమ్ గవర్నెన్స్, డేటా ఆధారిత విధాన నిర్ణయాలు, డిజిటల్ పౌర సేవలు వంటి అంశాలను వివరించారు.
- పశ్చిమ బెంగాల్ పర్యటనకు వెళ్లిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలికేందుకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, చీఫ్ సెక్రెటరీ, డీజీపీ రాకపోవటం, రాష్ట్రపతికి వాష్‌రూమ్‌లో నీళ్లు ఏర్పాటు చేయకపోవటం వంటి చర్యలతో టీఎంసీ ప్రభుత్వం అవమానించింది. రాష్ట్రపతి పర్యటన కోసం తగిన ఏర్పాట్లు చేయకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై కేంద్ర హోం శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది.
- ఐసీసీ టీ20 క్రికెట్ ప్రపంచకప్ చరిత్రలో మూడో టైటిల్ను అందుకుని టీమ్ఇండియా చరిత్ర సృష్టించింది. బుమ్రాకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', శాంసన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ' అవార్డులు లభించాయి.

---

# విద్య, ఉద్యోగ సమాచారం

**ఎస్బీఐలో స్పెషలిస్ట్ క్యాడర్ ఆఫీసర్ పోస్టుల భర్తీ**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) హైదరాబాద్, ముంబయి బ్రాంచిలలో ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్ ఇంటర్నల్ ఆడిట్ విభాగాల్లో స్పెషలిస్ట్ క్యాడర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 116 పోస్టులను భర్తీ చేస్తారు. ఇందులో అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) పోస్టులు 12, డిప్యూటీ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) పోస్టులు 43, డిప్యూటీ మేనేజర్ (సీఏ- ఇంటర్నల్ ఆడిట్) పోస్టులు 61 వరకు ఉన్నాయి.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో సీఎస్/ ఐటీ/ ఎలక్ట్రానిక్స్ విభాగంలో బీఈ/బీటెక్ లేదా సీఏ (చార్టెడ్ అకౌంట్)లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా సంబంధిత పని అనుభవం కూడా తప్పనిసరిగా ఉండాలి. సీఐఎస్ఏ, సీఐఎస్ఎస్పీ, డీఐఎస్ఏ సర్టిఫికెట్లు ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది. అభ్యర్థుల వయసు అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ పోస్టులకు 27 నుంచి 35 ఏళ్లు, డిప్యూటీ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) పోస్టులకు 25 నుంచి 35 ఏళ్లు, డిప్యూటీ మేనేజర్ (సీఏ) పోస్టులకు 21 నుంచి 35 ఏళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఎస్సీ/ ఎస్టీ/ ఓబీసీ/ దివ్యాంగ అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఆన్‌లైన్ విధానంలో మార్చి 15, 2026వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద జనరల్/ ఈడబ్ల్యూఎస్/ ఓబీసీ అభ్యర్థులు రూ.750 చొప్పున చెల్లించాలి. ఎస్సీ,ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు. విద్యార్హతలు, ఉద్యోగానుభవం ఆధారంగా ఎలాంటి రాత పరీక్ష నిర్వహించకుండానే ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి నెలకు రూ.64,820 నుంచి రూ.93,960 వరకు జీతంగా




చెల్లిస్తారు. ఎంపికైన వారు హైదరాబాద్, ముంబయి బ్రాంచుల్లో విధులు నిర్వహించవల్సి ఉంటుంది.

**డిగ్రీ అర్హతతో 216 కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు..**

కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని ఢిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 216 అసిస్టెంట్ మేనేజర్ (టూరిజం, అకౌంట్స్, లీగల్, ఐటీ, పబ్లిక్ రిలేషన్స్), రేడియో గ్రాఫర్, ఆప్టోమెట్రిస్ట్, రిపోర్టర్, పట్వారీ, స్టెనో గ్రాఫర్ గ్రేడ్ 1 తదితర పోస్టులను భర్తీ చేయనుంది. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో మార్చి 18, 2026వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

అర్హతలు..

అసిస్టెంట్ మేనేజర్ (టూరిజం) పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు టూరిజంలో మాస్టర్స్ డిగ్రీ లేదా పీజీ డిప్లొమాలో ఉత్తీర్ణత పొంది ఉండాలి.

అసిస్టెంట్ మేనేజర్ (అకౌంట్స్) పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సీఏ/సీఎంఏతో పాటు 3 ఏళ్ల పని అనుభవం ఉండాలి.

అసిస్టెంట్ మేనేజర్ (లీగల్) పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎల్ఎల్‌బీతో పాటు 3 ఏళ్ల పని అనుభవం ఉండాలి.

రేడియో గ్రాఫర్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సైన్స్ గ్రూపుతో ఇంటర్మీడియట్‌తోపాటు రేడియోగ్రఫీలో డిప్లొమా/సర్టిఫికేట్/బీఎస్సీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి.

పట్వారీ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 18 నుంచి 32 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పదేళ్ల వరకు గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఈ అర్హతలు గలవారు ఆన్‌లైన్ విధానంలో 28 మార్చి 2026 రాత్రి 11:59 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుము కింద జనరల్ అభ్యర్థులు రూ.100 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ, మాజీ సైనికోద్యోగులు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. టైర్ 1, టైర్ 2 రాత పరీక్షల ద్వారా తుది ఎంపిక ఉంటుంది. రాత పరీక్షలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు పోస్టును బట్టి రూ.18,000 నుంచి రూ.1,51,100 వరకు జీతంగా చెల్లిస్తారు.

**సౌత్ ఇండియా బ్యాంక్‌లో ప్రొబేషనరీ ఆఫీసర్ ఉద్యోగాలు**

ప్రభుత్వ పరిధిలోని పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ సౌత్ ఇండియా బ్యాంక్ లిమిటెడ్ ఒప్పంద ప్రాతిపదికన ప్రొబేషనరీ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ నోటిఫికేషన్ కింద వల్నెరబిలిటీ అసెస్‌మెంట్ అండ్ పెనెట్రేషన్ టెస్టింట్ (వీఏపీటీ), ఐటీ జనరల్ కంట్రోల్స్ (ఐటీజీసీ) ఆడిట్ (స్కేల్ 1, 2), ఆర్ఈడీ టర్మ్ లీడ్ (స్కేల్ 1, 2) పోస్టులను భర్తీ చేస్తారు.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం 50 శాతం మార్కులతో కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ (బీటెక్)లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. నోటిఫికేషన్ లో సూచించిన విధంగా సంబంధిత విభాగంలో కనీసం రెండేళ్ల అనుభవం ఉండాలి. అభ్యర్థుల వయస్సు ఫిబ్రవరి 1, 2026 నాటికి 35 ఏళ్లు మించకూడదు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్ల వరకు వయోసడలింపు ఉంది. అర్హతలు కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో మార్చి 9, 2026వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.